అన్వేషణ

[కథ]

శ్రీ ఏలూరి సుబ్రహ్మణ్యం

నేను చచ్చిపోతాను, ఇంక బ్రతకడం సున్నా. చచ్చిపోతే-రెండ్రోజుల భయం లేదు. చావు ఏమీ భయం పుట్టించదు. చల్లగా తన చెయ్యి పెట్టి నిమురుతుంది. ధావుకు మంచం పేచిన తెల్లటి తెర నిర్మలంగా నిశ్శబ్దంగా కత్తి అయి అలాగా ఈ భౌతికసంబంధాలన్నింటికీ దూరంచేసి ... అవతలదారికి తలుపు తీసేస్తుంటుంది. ఇట్లా ఈ బాధ చావుకు మంచు చావు!'

ఇదే జగన్నాథానికి గ్రంథాలయం తలుపుకు తాళంవేసేటప్పుడూ తీసేటప్పుడూ కలిగే ఆలోచన!!

ఈగ్రంథాలయం స్థాపించినప్పుడు చేయించిన ఆబల్లమందర, ఆతనా తీర్థకైనకుర్చీలో కూర్చుని వ్రాసుకుంటుంటాడు. బల్లమీదపడ్డ నల్లసిరా ఎర్రసిరా మరకలు, అవి రెండూ కలసి ఏర్పడ్డ గ్రాత్తసిరా మరకలు చూస్తే అక్కడ కూర్చోవాలనిపించదు. అట్లాగే కొందరు తొడుక్కునే చొక్కాలను చూస్తే మనకు తొడుక్కోవలె ననిపించదు.

రెండువేలబట్టీ అతనికి ఇట్లా చచ్చిపోతానని ఆలోచన. పైగా జడలు కట్టిన అతని శీర్షరేఖలూని ముచ్చలు ఎంచి చూపిస్తూ పాములాగా వంగి వీలికలై చంద్రస్థానంలోకి తునియాలైన రేఖలుబోతే ఏమవుతుంది? అని ప్రశ్నించాడు అనేకమందిని.

.. ..

సీకటిని వణికించే ఇంత చలిలోనూ చంద్రుడు వస్తున్నాడ!

చినిగిపోయిన గళ్లలుంగీ మాసిన మరకల సిల్కులాల్చీ ... పంపాకారంలేని తలకట్టు. దారితప్పిన బాటసారిలాగా ఒక నడికారు వ్యక్తివచ్చి ఒక పుస్తకం ఇస్తారా అని అడిగాడు.

'ఏం పుస్తకం...ఇప్పుడు ఇవ్వాళ ఇంక మూసివేశాయింపు'

'అవ్వడే?...' అన్వేషకునిలాగా అతని దృక్కులు అరఅరా పరిశోధించినట్టుంది.

చదువుకునేవాండ్లు తా అతని వాలకం చూచి 'ఎవరు' అని వాండ్లలోవాండ్లే పెదమలు దాటకుండానే గుసగుసలాడారు.

పుస్తకం అడిగి వాయన వెళ్లిపోయినాడు ప్రక్కకుర్చీలో చదువుకుంటూ కూర్చున్న ఇ-లోకరు ఆయన ఎవరండీ మొన్నవాడికి వెళ్లినప్పుడు కృష్ణబిడ్డున మా ర్వాడీ గుడి ఉంది చూచారూ ... దాని దగ్గిర కెట్టుకిందకూర్చున్నాడు. అట్లా ఉంటాడేమిటి?

'ఏమో!...నేను ఎరుగను ఇంకెవరినన్నా అడుగుదామా!...'

'కాదు. ఈయన్నే.'

జగన్నాథం లైబ్రరీలో వ్రాసుకుంటున్నా ఇరుసును చుట్టుకతిరిగే చక్రంలాగా అతిన్ని ఆ ఆలోచన అట్లాగే...! ఎంతో మందికి అతనిచ్చే పుస్తకాలు వాళ్లతో నేమీతులు లాగా మాట్టాడి కదుపులో కలకరం చెయ్యి పెట్టి తీసేసినమాట అతనికి తెలుసు. అయినా అతనికి ఏపుస్తకమూ చదువుకోను మనసుపుట్టలేదు.

ఎవరో కేకవేసి పిల్చినట్టు అతనికి తోచింది. జనతీగి చూచి అన్నివైపు పరకించాడు. ఎవరిపాటికి వాండ్లు చదువుకుంటున్నారు తప్ప మరేమీ లేదు.

... ...

'ఒక పుస్తకం ఇస్తారా?'

ఆకలి అంత ఆవేశంతో అడిగిన ఆ వ్యక్తికి సమాధానంగా 'ఏం పుస్తకం?' అన్నాడు జగన్నాథం.

'ఏదైనా కొంచెం మనశ్శాంతిని ఇచ్చేది—'

జ: '... ... ...'

'అట్లా చూస్తారేం?'

జ: 'మీ దే ఊరు?'

'ఒక ఊరనిలేదు.'

'మరి స్వస్థలం—'

'అతన్ని దేనికి'

'ఇక్కడ ఎక్కడ ఉంటున్నాడో తెలుసుకోవాలి'

'ఎక్కడ మావాండ్లెవరూ లేరు.'

'ఈ పుస్తకం చూడండి!'

'ఏది కద్దు. గరుడపురాణం ఇవ్వండి.'

... ...

(పుస్తకంతీసుకొని ఆయన వరండాలో పడుకొని చదువుకుంటున్నాడు.) ఈగ్రంథం ఎంతోమంది అడిగారు. దీన్ని పొంగంగా చదివిన పోయాయాలు గారూ చనిపోయి ఏణ్ణర్థందాటింది. ఉత్తరగోక ప్రపత్తి ఇతనికి!- అయినా అశక్తిని చూచి నప్పటినుంచీ జగన్నాథానికి ఆయన విషయం తెలుసుకోవాలనే ఆసక్తి కలిగింది.

ఇంతకూ ఆయన్నుగూర్చి తెలిసింది ఎంత కనుక్కున్నా అతనిపేరు చక్రవర్తి అనీ, 'కెమిస్టు' ఉద్యోగం పోయిందనీ...ఇంక మళ్లీ ఏ ఉద్యోగమూ చెయ్యడనీ...అంతే!

అతనికి ఉద్యోగం పోవడానికి ఇంక మళ్లీ చెయ్యనే సంకల్పం కలగడానికీ మధ్యలన్న అఖాతంలోను?

శాస్త్రజ్ఞుని పిపాస-అంతకన్నా గుండె ఉన్నమనిషికి చివుక్కుమంటే కలిగే ప్రతిస్పందన ఇల్లాంటి దనటానికి వీలులేదు. అతన్ని చూచి నప్పుడే జగన్నాథానికి ఆయన అట్లా ఉన్నాడెందుకు అనుకున్నాడు!

మళ్లీ ఈసారి చక్రవర్తి కనిపించగానే జగన్నాథం వాళ్లయింటికి ఆయన్ను భోజనానికి పిలిచాడు. ఆయన మాత్రం కొడికట్టిన దీపపు వత్తులాగా 'నేను రాలేనండి' అని ఒకసారి ముఖంతుడుచుకున్నాడు. ఎంత ప్రయత్నించినా ఆయన రాకపోవడం స్పష్టమైంది. తర్వాత తిన్నగా జగన్నాథం' మీ ఉద్యోగం దేనికి పోయింది ?' అని అడిగాడు.

'హత్యానేరం—'

'హాన్యే!...' అని దగ్గి జగన్నాథం కొయ్యబొమ్మై మ్రోయినాడు.

నాలుగంచులూ ఏకమై మహార్ణవం ఒక వ్యక్తిని చుట్టబెట్టుకుంది. ఉక్కిరి బిక్కిరవుతున్నాడు జగన్నాథం. కత్తిని గుండెలనిండా దుయ్యగలిగిన కసాయి చేతికెదురుగ్గా నిల్చుని మాట్లాడటం ఇంతకన్నా తీగమీద నడవడం కేలి ! 'మీరు...హంతకులా...' 'నేను కాదు...' '...మరి...'

'హత్యానేరం నామీదపడ్డది. నాన్నేహిత్యాణ్ణి హత్యచేశారు. మేమిద్దరమూ కలకత్తాలో ఉండేవాళ్లం అప్పుడు ఒక్కచోటనే!'

'ఇంతకు హత్య ఎవరుచేసారు?'

'ఏమో?...అనుమానం మీద పైకి చేసి మళ్లీ విడిచిపెట్టారు.'

'మళ్లీ వస్తానండీ!...' (అతను వెళ్లాడు)

చదవనంలేకుండా అతను అట్లాకట్టే విరిచినట్టు ప్రశ్నకు ప్రశ్నకు సమాధానం చెప్తూ మాట్లాడుతుంటే, అంతకంటేనత్వం, స్థిరత్వం అట్లా అతనికి వరంలో ప్రతిధ్వనిస్తుంటే ఇతను హత్యచేసి ఉంటాడనుకోక పోవడానికి గానీ, అతను చెప్పిన దాన్తో తృప్తి చెందటానికి గానీ ఏంవీలు ?

అదివరలో అతనిమీద జగన్నాథానికి కలిగిన జాలి ఇల్లా మారింది' హంతకులు క్రూరులు కారు. ప్రక్కవాడికి బాధ కలిగించటాని కేమో ఇట్లాంటి అవకతవకలకు అలవాటుపడిఉంటారు చేకపోతే ఆ వేషం ఏమిటి? మర్యాదస్తు డెవరైనా చూస్తే నవ్విపోరూ? చొక్కా గుండీ పెట్టుకోవాలన్న కాస్త ప్రసంచజ్ఞానం లేకు లేదు ఇంకా అమాయకి మనిషేనా ?

ఇతని విషయం పోలీసు ఇన్స్పెక్టరు చెవిలో వేశాడు ఎందుకైనా మంచిదని. —వెన్నెట్లో పాయలు పాయలై పారా వెల్లి పరదకట్టినకృష్ణవేణి కిన్నెరలాగా వాటల్యం నేస్తూ ఛింగిలై ఆర్ద్రమైపోతున్నది. ఈ ఆర్ద్రతకు ఆవలితీరాన ఉండవల్లి కొండలు కాఠిన్యం కరడుగట్టినట్టున్నాయి. ప్రశాంతతకు జన్నెనుకలాగా కంకట్ట. గడ్డిపువ్వులూ అక్కడ చెంకితొడుగు తొడుక్కున్నాయి.

దేహంతో గాని చారని స్పర్శజ్ఞానం చచ్చిపోతుకున్నా చక్రవర్తికి వెన్నెల తీగెల అందం, వెన్నెలా మూట కట్టుతూనే ఉన్నాయి.

అందుకనే అతను ఆప్రదేశాల్లో ఒంటరిగా తిరుగుతూ ఉంటాడు.

తిరిగి తిరిగి బందరు కాలువ లాపులదగ్గర కొచ్చి పడుకుంటాడు.

విగతజీవుల పవిత్రాత్ములు చంద్రపథం చూపిస్తూ కళకళ లాడుతున్నాయి. అవే ఆచుక్కలు !

ఈరాత్రి కొంచెం చలిగా ఉంది. అతనికి నిద్రపట్టలేదు. బారెడు దూరములో ఆగిన కొబ్బరి పిందలు మీదిగా వగరువాసన వస్తున్నది. దానితోపాటు దానితోపాటు ఆ గాలి మలుపులో 'కానుల పేరు దొంగల పాలు కాకుండా బలదరు రేవు చేరితే ఏకు కొండలయ్యకు కొబ్బరికాయ కొడ్తాను. ఈడి కెవరో వస్తున్నట్టుంది బావయ్యా!' ...'నే నుంటేనే... పట్టపగలు ఈరేయి దొంగ అనుకు పెడ్తే నడుము విరగదూ ...' ఈ మాటలు !.

చక్రవర్తికి పడుకున్నా నిద్ర ఇంకా రాలేదు.

బ్రిడ్జిమీద నుంచి కొంచెం పొట్టిగా భుజాలు లావుగా కుండ్రం తిరిగిన ఒక వ్యక్తి వస్తున్నాడు. ఆయన కోటుజేబులో పెట్టుకొన్న టోపీలో ఏవో కాయితాలు మళ్లీ సర్దుకొని బొంకుకు గొంతెత్తి 'ఎవరక్కడ' అన్నాడు.

'.....'

'ఆపకుకున్న దెవరు?'

'... వరు?...'చక్రవర్తి

'మీరే ?...'

'నేనా?...'

'...మీకోసం...'

'ఎవరు ? జగన్నాథంగారా ?'

'నేను లేంకి ఇప్పుడేదైనా గెటుబండి వచ్చిందా?' (ఆయన ఇంకా దగ్గిరకొస్తున్నాడు)

'నేను చూడలేదు'

(ఆయనలాగు తెలుపుదూలం మీద వచ్చి కూర్చున్నాడు) 'ఇక్కడ ఉంటున్నారా?' అన్నాడు మేకు కొట్టినట్టు కొడగా.

'.....'

'మీ పేరు చక్రవర్తేనా ?'

'చక్రవర్తి'

'ముద్దుపేరా.'

'...అంతే...'

'మీ వాళ్లు ముద్దుటకు పిలిచేది.'

'.....'

'కలకత్తాలో చచ్చిపోయిన మీనాన్నేహితుడెవరు?...అయ్యో!...'

'హత్య...'

'మీ పేరేమిటి?'

'మీమీద కేసుకొట్టేపాను కదూ.'

'...మీ కెందుకు?!

'కావాలి !'

'ఇంతకన్న మీకు తెలుసుకోవగిన విషయాలు మరిలేవా ?'

'నేను తెలుసుకోవాలి.'

'ఏమిటి ?'

'అసలు నిజం చెప్పండి!'

'.....'

'ఊఁ...కానివ్వండి ఆహత్య ఎవరుచేసారు ?'

'...అధికప్రసంగం?'

రహస్య కాళాధికారి కాళ్లను చూపిస్తూ 'మీరు హంతకులు...విచారించాలి. నడవండి స్టేషనుకు—'

డొంగలమీదనుంచి వచ్చేవగరువాసన... దానికి తోడు చుట్టకమూరా ఘాటుగావస్తున్నది. 'కల్లుకంపులాగున్నది... ఈమురికిగుంటలు.' అని ఇన్స్పెక్టరు ముక్కు నలుపుకొని టోపీ పెట్టుకున్నాడు.

భూమిలో వ్రేళ్లుపాతుకున్న చెట్లు వెల్తురులో ఊపులు చాచుకోగలవు. మనిషికళ్లకు వెల్తురును చూస్తే నీళ్లు కమ్ముతాయి.

మరి మరిషి సత్యాన్వేషణ చెయ్యడం ఎట్లా ?

Cigarette Prices

THESE ARE THE MAXIMUM RETAIL PRICES NOTIFIED BY GOVERNMENT

గవర్నమెంటువారిచే ప్రకటింపబడిన

గరిష్ఠప్రమాణపు చిల్లరధరలు దిగువవ్రాయబడినవి.

		రు.అ.పై
* స్టేట్ ఎక్స్‌ప్రెస్ 999	50కి	2 0 0
* స్టేట్ ఎక్స్‌ప్రెస్ 555	50కి	1 14 0
* క్రేవన్ "ఏ"	50కి	1 10 0
* విల్స్ గోల్డ్‌ఫ్లేక్	50కి	1 6 0
ప్లేయర్స్ వ్యాచెలర్	50కి	1 4 0
* ప్లేయర్స్ నావికట్ / మీడియం / ప్లేయర్స్ వర్జీనియ / విల్స్ నేవికట్	50కి	1 2 0
లయెర్స్ క్లబ్	20కి	0 9 0
ప్లేయర్స్ వ్యాచెలర్ / ప్లేయర్స్ మాగ్నమ్స్ / క్యాప్స్టన్ మాగ్నమ్స్	10కి	0 4 0
ప్లేయర్స్ వర్జీనియా / విల్స్ నేవికట్	10కి	0 3 6
విజర్స్	10కి	0 3 0
పాసింగ్ షో / హనీ డ్యూ / కరేలాస్ స్పెషల్ కట్	10కి	0 2 6
ఎలిఫెంటు	10కి	0 2 0
ఎ. వి. వి. / జీప్సు స్పెషల్సు / నవ్ క్లిపర్ / గిసిగోల్డు / నెక్టార్ / స్పోర్ట్సుమన్	10కి	0 1 3
అక్బర్ షా / వ్యాల్ / హోటాల్	10కి	0 1 0
వ్యాలెల్ అప్సు / దకరా / పెట్రో / రెడ్‌లిడ్డు / రెడ్ ల్యాంపు / టెలిగ్రాఫ్ / టైగర్ / వాడ / వోర్డ్ ట్రి	10కి	0 0 9

* మార్కు చూపిన బ్రాండ్లు 1943 ఆరంభంనుంచి డిస్ట్రిబ్యూషనుకు లభించుటలేదు.

DO NOT PAY MORE

పై ధరలకన్న హెచ్చుగా చెల్లింపవద్దు.

నోటిఫికేషనునుండి

సిగరెట్లపు స్థానికముగానగాని, రాష్ట్రీయముగానగాని పన్ను చెల్లింపవలసినచోట్ల, ఆస్థలమందలి డీలర్లు, పన్నుకు సరిపోవునంత మాత్రము పై గరిష్ఠప్రమాణపు ధరలకంటె హెచ్చుగా వసూలు చేయవచ్చును.

ISSUED BY

THE IMPERIAL TOBACCO CO. OF INDIA LTD.

C. P. 12 A

AFTER MALARIAL FEVER

మలేరియా జ్వరం తర్వాత

ఏంజియర్సు ఎమల్షన్ Angier's Emulsion లో జంతు క్రొవ్వేమిలేదు. అది తయారు చేయబడునప్పుడు చేతితో తాకబడదు. అందుచేత దానిని అన్నికులాలవారు వాడవచ్చును.

యుద్ధసమయ ప్రతిబంధకములవలన సరఫరాలు మిక్కుమాలినున్నవి.

ANGIER'S EMULSION

Times have changed !

TIME-KEEPERS in Shakespeare's Day & present day

రోజులు మారినవి

షేక్సుపియర్ నాటియాక్కయు నేటియాక్కయు గడియారాలు

షేక్సుపియర్ మహాకవి గడియారాల మొదటిదశను చూచాడు. అప్పుడు స్ప్రింగులు లేవు. గడియారందాగాలకు పిన్నులు, రిపెట్లు చేసేవారు. గిర్ రటింగు చేతితో బహుమోటుగా చేసేవాళ్లు. ద్యాలెన్సు స్ప్రింగుకు వంది వెంట్రుకలువాడేవాళ్లు. నేటో, గడియారాలు గత నాలుగువందలయేండ్ల పనితనం, పరిశోధన, విజ్ఞానముల అనుభవమూలో తయారైనవి. ప్రాచీన, అధునాతన పరిశోధనాలు అన్నీ వెస్టెండ్ గడియారాల్లో మిళితమై వున్నవి. కావలసినవాళ్లకు చేటలాగుచునితం.

ఎక్స్ట్రా "ఎఫ్"

18 క్యా॥ సాలిడ్‌గోల్డు, హెవీరేసు .... రు. 280

రెగ్యులర్ అరబిక్ లేక స్క్వేర్ట్ఫుల్ డయల్ అదే ఖరీదు

ఎక్స్ట్రా "హెచ్"

18 క్యా॥ సాలిడ్‌గోల్డు, హెవీరేసు .... రు. 345

వెస్టెండ్ వాచ్ కంపెనీ,

బొంబాయి — కలకత్తా.

రవాణాం ప్రతిబంధకంవల్ల ప్రకటించిన రకాలన్నీ సప్లయి చేయలేక పోవచ్చు. జనాన్ సాధ్యమైనంతవరకు. స్టాకులో వున్నవాటిని అర్డర్లు ప్రకారం పంపుతుంటాం.

West End Watch Co

Bombay — Calcutta

వారఫలాలు

దైవజ్ఞులు శ్రీరాచినూతల ఆంజనేయులు

మార్చి 5-తేదీమొ॥ మార్చి 11-తేదివరకు

[లగ్నఫలములను అష్టమాగ్ని, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారవచును గాన వరకు ప్రయాణములుగ నెంచరాదు.]

గ్రహస్థితి

రవిబుధులు (కుంభం), శుక్రశనులు (వృషభం), గురువు (కటకం), శుక్రుడు (మకరం), చంద్రుడు (మిథున కటకసింహ కన్యల్లో)

ధరలు

(గ్రహబలపరీక్షణముల ననుసరించి వ్రాయబడినవి. కేవలము అనుసరణీయములుకావు.)

పట్టు, ప్రత్తి, (నూలు)

పట్టు కొంత ప్రోత్సాహము పొందును. ప్రత్తి (జారిల్లా) దినవారి ధరలు వారహెచ్చుఅగుచుండును. స్పెక్యులేషన్ ప్రోత్సాహకరము కాదు. నూలు, వస్త్రములు కొంత ప్రోత్సాహము తగ్గును.

కొండి - బంగారాలు

బంగారు స్వల్ప మందముతో స్థిమితముగా నుండును. వెండి వారాంతమున చెలామణి తగ్గును. 9 అమ్మి 11 కొనుట లాభకరము.

వాటాలు

చలామణి అస్థిరముగా నుండును.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొట్టుధాన్యములు (వరి మొదలు) స్వల్పముగా గిరాకి అగును. నూనె పప్పులు (వేరుశనగ మొదలు) కొంత ప్రోత్సాహము పొందును. కొనుట లాభకరము. మిర్చి మొదలగు కారపు దినుసులు త్వరలో హెచ్చును. కొని దాచుము.

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1పాదం,)

ఈవారంలో మీయ వృత్తిఉద్యోగాలు ఉత్సాహంతో నడపలేకపోతారు. ఆర్థికంగా కొంత ఒత్తిడి కలుగుతుంది. కాని లాభంలో రవి పట్టుబాట్లు కలిగిస్తాడు. అయినవానికై విచారిస్తూ మనస్సు చెడగొట్టుకోకండి. వ్యాపారాదుల్లో స్థిమితం కలుగుతుంది. ఆ ముష్కిలకవిచారం, గ్రంథపఠనా మనస్సుకు శాంతి ఇవ్వకలవు. ప్రస్తుతం 10 వరకు పరిష్కారాలు ఆపండి. 11 శుభవార్త.

వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈవారంలో లగ్నభాగ్యాధిపతుల పరివర్తనం వారాంతంతో ముగుస్తుంది. ముఖ్య పరిష్కారాలు వ్యవహారాలేలూ, అనుసరించిన వ్రాతిలూ త్వరపడి 6,7 తేదీల్లో ముగించుకోవడం మంచిది. వృత్తివ్యాపారాల్లో సుమానువార్తలు కొంత సిరుత్సాహం కలిగించవచ్చు. లగ్నంలో శుక్రశనుల తాకిడి అంత ప్రోత్సాహకరం కాదు. క్లేశాలకు అవకాశం ఇస్తుంది. ప్రయాణం 8,9 ల్లో జాగ్రతపరిచయించే జాగ్రత్త. 6 శుభవార్త.

మిథునం (మృగశిర 3,4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలోకూడా మీస్థితి యథాపూర్వమే యుండుటుంది. కర్చులు విపరీతంగా వున్నా ధనాదాయానికి లోటుండదు. ప్రయాణం వారాంతంలో క్రమతో ముగుస్తుంది. 8, 9 తేదీల్లో శుభ ప్రస్తావనలు, నూతనయత్నాలు, ముఖ్యకార్య ముగింపులూ మంచి ఫలితం ఇవ్వగలవు. వృత్తివ్యాపారాల్లో ఎక్కువ మార్పులు ఉండవు. 11 క్రమ.

కర్కాటకం (పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో లగ్నంలో గురువూ వక్రమంలో శుక్రుడూ విలాసవిహారాలలో మనస్సును ఎక్కువగా పోనిస్తారు. ప్రయాణం 6,7 తేదీల్లో వారాంతంలో మంచి ఫలితం ఇస్తుంది. సమాజం మిత్రులూ, ఎక్కువ కార్యం తీసికోవచ్చు. కుటుంబంలో అభిప్రాయ భేదాలకూ, మనోజాగుప్తకూ 8-9 తేదీల్లో వీలుంటుంది. ప్రస్తుతం వ్యవహార పరిష్కారాలు వద్దు. ఆర్థికంగా స్థిమితం కలుగుతుంది.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

గురువుకు స్వోచ్చం అవడంవల్ల వ్యయంలో వున్నా మీ కేమీ లోటు కలుగదు. లాభంలో కుజశనులు వచ్చే లాభాలకు ఆటంకం కలిగిస్తూ యున్నారు. పంచమ రవి బుధ సంబంధంకూడా అంత ప్రోత్సాహకరం కాదు. దూరప్రయాణాల వల్లక్లేశం, స్పెక్యులేషన్‌లో ప్రవేశం, పొరపాట్లు కలుగుతూయుంటవి. ఆప్తులతో కలహాలు కలుగుతవి. ఆరోగ్యంకూడా ప్రోత్సాహకరం కాదు

కన్య (ఉత్తర 2,3,4, పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో అష్టమాధిపతి ఒరపిడివల్ల (పంచమాధిపతి భాగ్యంలో, భాగ్యాధిపతి పంచమంలో పరివర్తనం కలిగియున్నా), వ్యవహారాలూ, ప్రయత్నాలూ అనుకున్నంత ప్రోత్సాహకరంగా సాగవు. కొంత త్రిప్పలూ, వ్యయం, ప్రయాసా కలుగుతుంది. వృత్తి నౌకరీలకూడా మధ్యంగానే యుంటవి. ఖర్చు విపరీతంగా వున్నా సర్దుకోగలుగుతారు.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో వృత్తివ్యాపార నౌకరీల్లో మందగమనం కలుగుతుంది. కుటుంబంలో ఎవరికో యొకరికి అనారోగ్యం, లేక ఆర్థికంగా ఒత్తిడి, మనోజాగుప్తా ఈవారం అంతా యుంటుంది. ఆర్థికపరిస్థితుల్లో ఎక్కువ మార్పులు ఏమీ యుండవు. సారస్వతకళల్లో ప్రోత్సాహంకలుగుతుంది. ప్రయాణం వారాంతంలో సృజా అవుతుంది. ముఖ్యకార్యముగింపులు కిరకూ లాభకరం.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో 7 వరకు ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులు అంతప్రోత్సాహకరముగా వుండవు వ్యాపారం, ఉద్యోగాల్లోకూడా చిక్కులు విడిపోవు. ప్రయాణం సాగదు గురుబలం వల్ల సారస్వతప్రయత్నం, చదువూ, సెమ్మదిగా సాగుతవి. భార్యాబిడ్డల ఆరోగ్యం అంత బాగాయుండదు. పరిష్కారాలూ, నూతనయత్నం వారాంతంలో లాభకరం. 10 11 శుభవార్త.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం.)

ఉపచయాల్లో క్రూరబలం, గురుశుక్రులూ బాగాయుండడంవల్ల అన్ని రంగాల్లో కూడా మీస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. శుభకార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతవి. వ్యాపారాదుల్లో మీబుద్ధిబలం మెచ్చు కొదిగాయుంటుంది. కోర్టువ్యవహారాలు వారాంతంలో అనుకూల అవుతవి. శృంగారగ్రంథాలు చదవాలనీ, విహారాసనీ, రాలమీద అభిలాషా హెచ్చుగాయుంటుంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

ఈవారంలో 8 వరకూ మీయత్నకార్యాలూ, కార్యక్రమం నిర్విఘ్నంగాసాగుతవి. తరవాత సామాజికవ్యవహారాల్లో, కుటుంబపరిష్కారాల్లో, చదువుకూ ఆటంకాలు కలుగుతవి. ప్రయాణం 6 7 ల్లో బాధకరం. కోర్టు వ్యవహారాలూ రాజీప్రయత్నాలూ 5 వరకు మంచిఫలితం ఇవ్వకలవు. స్పెక్యులేషన్ అనుకూలించదు. 8,9 ల్లో కుటుంబంలో అనారోగ్యం.

కుంభం (ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈవారంలో మీకు అనుకూలాలు, లేని వ్యవహారాల్లో ప్రవేశం వద్దు స్పెక్యులేషన్, వ్యాపారాలూ తృప్తికరం కావు. వృత్తి ఉద్యోగ నౌకరీల్లో మార్పులేమీయుండవు. వారాంతంలో కొంత మనస్సుకు అలజడికీ, అనారోగ్యానికీ వీలుంటుంది. ప్రయాణం, పరిష్కారాలూ 6 నుండలు 10 వరకు లాభకరం

మీనం (పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తర [illegible], రేవతి)

ఈవారంలో మీ గౌరవానికి, పేరు ప్రతిష్ఠలకూ భంగం కలిగించడానికి ప్రతికక్షులు ప్రయత్నిస్తారు. కాని గురుబలం మిమ్ముకాపాడుతుంది. ఖర్చుకుమించిన ఆదాయం కలుగుతుంది. ప్రయాణం, పరిష్కారాలూ 7 నుండి మంచిఫలితం ఇవ్వకలవు. 5.6 తేదీల్లో భారీగా వ్యాపారాలు సాగించడానికి ధైర్యం చాలదు. 9.10 శుభవార్త, 11. ప్రయాణాంధ.

నేషనల్ ఇండియన్ లైఫ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు: మర్కంటైల్ బిల్డింగ్సు, నెం. 9 లాల్‌బజారు, కలకత్తా.

బ్రాంచి ఆఫీసు : 334 తంబుచెట్టివీధి, పో. బా. 150 మదరాసు.

కళ ఆఫీసు:-లిమెంటోరోడ్, కెబిడా. బ్రాంచి ఆఫీసు:-1101, సర్దార్‌బజార్, హైదరాబాద్ (దక్కన్).

కావలెను

కృష్ణా, గుంటూరు, నెల్లూరు, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరిజిల్లాలలో మిక్కిలి ధారాళమైన కమీషను పద్ధతిపైన ప్రాతినిధ్యము వహించి పనిచేయుటకు, పలుకుబడి గలవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. వలయువారు దిగువ అడ్రెసుకు వ్రాసికొన గోరెదము.

బ్రాంచి మేనేజరు,

యునైటెడ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

కాకినాడ.

మదనకామేశ్వర లేహ్యం

WONDER MADAN KAMESWAR LEHYAM

మేహాము, నిస్సత్తువ, నిస్త్రాణ, అక్కట్టము, అతిమూత్రమును హరించి మిక్కిలి బల్యవృద్ధిని, బలమును, ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బిల డబ్బాయు. 20 మందుల డబ్బి రు. 1/12. వ. పి. రు. 0-9-0. వ్యాధులకు ఉచితము.

పి. కె. పి. అండ్ కంపెనీ, కొత్తపేట(గోదావరిజిల్లా)

ముదరాస బ్రాంచి:—7, పీకుమొదలివీధి, జార్జిటౌన్. పెద్దమ్మ టాకీస్ ఎదురుగ.

ఆతంకనిగ్రహ మాత్రలు

దేనికివినియోగపడునో మీకు తెలియునా?

వీర్యక్షయము, అకాలముల్లోనే నీరసము, శరీర, మానసిక దౌర్బల్యము, సుండెడడ, ఆకలి లేకపోవుట, మలబద్ధకము, అజీర్ణము మున్నగు దోషముల నీమాత్రలు నిర్మూలించును.

పైన ఉదాహరించిన దోషములతో మీరు బాధపడుచున్నారా? అటులైన యీమాత్రలు సేవించి బాధనివారణను కొనుడు. ఒకసారివాడి, సంతృప్తి గొందుడు 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1 4.

ఆతంకనిగ్రహ ఫార్మసీ,

26, బ్రాడ్వే, మదరాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు హార్బర్‌రోడ్డు, బెజవాడ. నీలం & కో ప్రైస్ రోడ్డు, విశాఖపట్టణము. ఆర్. వి. సుబ్. శర్మ, రాజమహేంద్రవరము.

Edited Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras